## మూడు గంటలతో ఎకరం పొలం పారదు..



తరిగొప్పుల, నవంబర్ 22 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇస్తామంటున్న మూడు గంటల కరెంట్‌తో ఎకరం పొలాలనికి నీరు పారదు. బోరుబావుల్లో నీరున్నా కరెంట్ లేక పంటలకు నీరందే అవకాశం ఉండదు. ప్రస్తుతం రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హయాంలో ఇస్తున్న 24గంటల ఉచిత కరెంట్‌తో అవసరం ఉన్నప్పుడు పంటలకు నీటి తడులు పెట్టుకుంటున్నాం. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాకే విపరీతమైన పంటలు పండించుకుంటున్నాం. మకు సాగునీటి సౌకర్యం లేకపోవడంతో బోరుబావులు కిందనే పండించుకుంటున్నాం. 24గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే రైతాంగానికి మేలు.

*- కుసుంబ రవి, రైతు, అంకుషాపూర్ బంజర్‌పల్లి, తరిగొప్పల మండలం*

## 'ధరణి'తో దళారుల బాధ తప్పింది..



జనగామ చౌరస్తా, నవంబర్ 22 : ఇది వరకు భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రైతులు ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేది. చివరకు దళారులను పట్టుకొని లంచం ఇస్తేగానీ పని అయ్యేది కాదు. ఇప్పుడు ఆ బాధ లేదు. 'ధరణి' వచ్చాక మా నాన్న పేరిట మూడు ఎకరాల ఆరు గుంటల వ్యవసాయ భూమి ఉంటే మేం ముగ్గురం అన్నదమ్ములం కలిసి పంచుకున్నం. ఎవరి భూమిలో వాళ్లం ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నం. 'ధరణి' వచ్చాకే దళారుల బాధ తప్పింది. ఇప్పుడు ఆన్‌లైన్ ఎప్పుడైనా..ఎక్కడైనా భూమి వివరాలు తెలుసుకోవచ్చు. రైతు ఏలు ముద్ర లేంది నా భూమి ఎవరి పేరుమీదకు మారదు అనే భరోసాతో రైతులు ఉన్నరు.


*- ముస్త్యాల నాగరాజు, యువరైతు, ఓబుల్ కేశవాపూర్*



# అభివృద్ధికి అండగా నిలవండి

- సీఎం కేసీఆర్ పాలనలోనే సమగ్రాభివృద్ధి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- తరిగొప్పలలో విస్తృత ప్రచారం

తరిగొప్పుల, నవంబర్ 22 : తెంగాణలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని, ఎన్నికల వేళ ప్రతిపక్షాల నాయకులు చెప్పే మాటలు నమ్మొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారానికి ఆయన హాజరయ్యారు. బోనాలు, బతుకమ్మలతో స్థానిక మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటా ప్రచారంలో పాల్గొని సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో రాష్ట్రంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి చేసిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. మన కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని కోరారు. నాలుగు దశాబ్దాలు కాంగ్రెస్, ఇతర పార్టీలకు అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని అంధకారం చేశారన్నారు. ఎన్నికల కోసం మాత్రమే వచ్చే కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. 24గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ ఎన్నికలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే రూ.400లకే గ్యాస్, రూ.16వేల రైతు బంధు అమలు చేస్తారని వివరించారు. తెలంగాణకు సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని, అభివృద్ధి చేసిన పార్టీని ఆదరించి కారు గుర్తుకే ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు, ఎంపీపీ జొన్నగోని హరితాసుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలాసంజీవ, సర్పంచులు దామెర ప్రభుదాస్, ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, అర్జుల రమాసంపత్‌రెడ్డి, బెల్లం రాజు, అమిరిశెట్టి వీరేందర్, భూక్యా రవి, ఎంపీటీలు అర్జుల మధుసూదన్ రెడ్డి, భూక్యా జూంలాల్ నాయక్, తుపాకుల మంగ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ వంగ రామరాజుగౌడ్, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి అనిత, మండల నాయకులు తాళ్లపల్లి పోచయ్యగౌడ్, భూసయాదయ్య, ఏడేల్లి శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిని మహిపాల్, నేతుల సత్తయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్లు అర్జుల సుధాకర్‌రెడ్డి, సుంకరి రాజయ్య, పాండ్యాల రమేశ్, యూత్ అధ్యక్షుడు మాల్యాల సుధీర్, టోని, పంగ కిరణ్, గోలి సతీశ్, ఉమాశంకర్, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



ఓటర్లకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే రాజయ్య



పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మైనార్టీ యువత

## 'పల్లా 'సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక..

బచ్చన్నపేట, నవంబర్ 22 : మండలంలోని ఆలింపూర్‌లో మంగళవారం రాత్రి నిర్వహించిన ఇంటింటా ప్రచారంలో గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, మైనార్టీ నేత షరీఫ్‌ల ఆధ్వర్యంలో యువకులు పార్టీలో చేరారు. సాబీర్, అమీర్, సోహెల్, హైదర్, అప్సర్, ఫాజిల్, హైదర్‌పాషా, వలీ, మస్తాన్, బగ్దర్, యాకూబ్‌పాషా, హైదర్, షాదుల్లా, పాషా తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటేయించాలని పల్లా వారికి సూచించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నర్సిములు, ఆర్బీఎస్ కోఆర్డినేటర్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దాసారం శ్రీనివాస్ , నూరీమియా, కరుణాకర్‌రెడ్డి, నర్సిములు, సత్యనారాయణ, యాదిరెడ్డి, అంబదాసు, సాగర్, గోపి, నాయకులు పాల్గొన్నారు.

### 'పల్లా'ను భారీ మెజార్టీతో గెలిపించాలి..

బచ్చన్నపేట : ప్రజలు కారుగుర్తుకు ఓటేసి జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు కోరారు. గోపాల్‌నగర్ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రపు రమేశ్‌తో కలిసి ఆయన బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చేసిన అభివృద్ధిని వివరించి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకుడు కొండ హరికృష్ణ పాల్గొన్నారు. కొన్నెలో చేపట్టిన ప్రచారంలో సర్పంచ్ వెంకట్‌గౌడ్, శివకుమార్, ఆంజనేయులు, లక్ష్మణ్‌గౌడ్, మల్లారెడ్డి, సిద్ధిరాములు, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

### నేడు బచ్చన్నపేట మండలంలో 'పల్లా 'ప్రచారం..

బచ్చన్నపేట మండలంలోని ఐదు గ్రామాల్లో నేడు(గురువారం) జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తారని మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9గంటలకు బసిరెడ్డిపల్లి, 10గంటలకు కొడవటూరు, 12గంటలకు లక్ష్మాపూర్, మద్యాహ్నం 1గంటకు బోనకొల్లూరు, 2గంటలకు కేశిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం చేపడుతారని తెలిపారు. పార్టీ శ్రేణులు, ముఖ్యనేతలు హాజరు కావాలని ఆయన కోరారు.

## 'అభివృద్ధికి పట్టం కట్టాలి'

జనగామ రూరల్ : ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు అందాయని, బీఆర్ఎస్‌కు ఓటు వేసి అభివృద్ధికి అండగా నిలువాలని ఎంపీపీ మేకల కళింగరాజు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేసి పల్లాను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శామీర్‌పేటలో ఎంపీపీ కళింగరాజు డ్రైవర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ తాండ్ర స్వరూప, ఉపసర్పంచ్ తెల్జీరు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి నిమ్మల స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు డానియల్, నాయకులు మేకల రామకృష్ణ, దుబ్బాక ప్రసాద్, ఉప్పలయ్య, కుమార్, సల్మాన్, మల్లారెడ్డి, నర్సింగ్, నటరాజ్, చందు, నరేందర్, ఎల్లం రెడ్డి పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడి అరెస్ట్

జఫర్‌గఢ్, నవంబర్ 22 : మండలంలోని తీగారంలో ముస్కు రామనర్సమ్మ(60) అనే వృద్ధురాలి గొంతు కోసి హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసినట్లు వర్ధన్నపేట ఏసీపీ రఘుచందర్ బుధవారం తెలిపారు. మండలంలోని తీగారానికి చెందిన వృద్ధురాలు మతి స్థితిమితం లేక గ్రామంలో తిరుగుతుందన్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన సింగిరెడ్డి రవి గత కొద్ది రోజులుగా వృద్ధురాలు రామనర్సమ్మ తనను అకారణంగా భూతులు తిడుతుందని ఆమెపై కోపం పెంచుకున్నట్లు తెలిపారు. ఈ నెల 20న రాత్రి 10 గంటల సమయంలో రామనర్సమ్మ ఇంట్లోకి వెళ్లి గొంతు కోసి హత్య చేసినట్లు రవి అంగీకరించాడని తెలిపారు.

## 27నాటికి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి

జనగామ చౌరస్తా, నవంబర్ 22 : జిల్లాలోని జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఈ నెల 27నాటికి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య తెలిపారు. బుధవారం ఢిల్లీ నుంచి సీనియర్ కేంద్ర డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ వ్యాస్ రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్యతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్యకు పలు సూచనలు చేశారు. అనంతరం శివలింగయ్య మాట్లాడుతూ పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించడానికి సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ నెల 25నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, నోడల్ అధికారులు ఇస్మాయిల్, రాంప్రసాద్, ఏవో రవీందర్, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలు కష్ట జీవులు
### ఎమ్మెల్యే రాజయ్య

బచ్చన్నపేట, నవంబర్ 22 : మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో బుధవారం వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్టు తెలంగాణ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ పరిధి వడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. సమ్మేళనానికి శివరాత్రి దుర్గయ్య, వెంకటస్వామిలు ఆధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రైతబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరై మాట్లాడారు. వడ్డెరలు ముందు నుంచీ కష్టపడి పని చేస్తారని, శ్రమ శక్తినే నమ్ముకుంటారని తెలిపారు. ఐక్యతతో ముందుకు సాగి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ జేరిపాటి సత్యనారాయణ, ట్రస్ట్ వైస్‌చైర్మన్ ఎత్తరి అంతయ్య మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారానిరుపేద వడ్డెర్లకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జనగామ నియోజకవర్గంలో వెయ్యి మందికి ఉచితంగా లేబర్ కార్డులు చేయిస్తామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కొడిదల పోశయ్య, వెంకటస్వామి, బొంత పాండు, దండ్ల కరుణాకర్, దండ్ల విష్ణు, గొలుసుల తిరుపతి, పల్లపు యాదగిరి, శివరాత్రి శ్రీకాంత్, మల్లయ్య, కొడిదల రవి, కమ్మరాజుల చందు, శివరాత్రి పాండు, శివరాత్రి తిరుపతి, మల్లికార్జున్, వల్లెపు నాగరాజు, శేఖర్, శ్రీనివాస్, శ్రీకాంత్, మైసయ్య పాల్గొన్నారు.

## జనగామలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

జనగామ చౌరస్తా, నవంబర్ 22 : బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని 30వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, మల్లవరం అరవింద్‌రెడ్డి, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బండ పద్మాయాదగిరిరెడ్డి, పగిడిపాటి సుధాసుగుణాకర్‌రాజు, వాంకుడోత్ అనిత, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ, పాక రమా, గుర్రం భూలక్ష్మి నాగరాజు, మల్లిగారి చంద్రకళ రాజు, పేర్ని స్వరూప, మారబోయిన పాండు, జూకంటి లక్ష్మి, కర్రె శ్రీనివాస్, బాల్దె కమలమ్మ, సమద్, ముస్త్యాల దయాకర్, బొట్ల శ్రీనివాస్‌తో ఆయా వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు చెంచారపు పల్లవి నేతృత్వంలో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో, డమ్మీ ఈవీఎంలతో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. 12, 29వ వార్డులో మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజిద్, సౌడ మహేశ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్